మద్దూరులో అరెస్టయిన బీఆర్ఎస్వీ, బీజేవైఎం నాయకులు

మిరుదొడ్డి: భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్వీ నాయకులు

ఉద్యోగాలు భర్తీ చేయాలి

ఉద్యోగ భర్తీలను వెంటనే చేపట్టాలని కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని నాయకులు విమర్శించారు. అక్రమ అరెస్టుతో నిరుద్యోల ఉద్యమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోలేదన్నారు. శుక్రవారం నిరుద్యోగ సంఘాల పిలుపు మేరకు టీజీఎస్పీ ముట్టడిలో నేతలను మందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ప్రభుత్వ ఆదేశానుసారం విద్యార్థి ఉద్యమ నాయకులను అర్ధరాత్రి పూట అరెస్టులు చేయడం దారుణమన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నేతలు డిమాండ్ చేశారు.

సిద్దిపేట జిల్లా నెట్ వర్క్, జూలై 5

సిద్దిపేట రూరల్: పోలీసుల అదుపులో బీఆర్ఎస్వీ నాయకులు

చేర్యాలలో పోలీస్‌స్టేషన్‌లో నాయకులు

నారాయణరావు పేట: పోలీసులు అరెస్టు చేసిన మండల బీఆర్ ఎస్వీ అధ్యక్షుడు గోవిందారం రవి

తొగుట పోలీసు స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

నోట్లోమట్టికొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రతాపరెడ్డి

గజ్వేల్,జూలై5 : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగయువతనోట్లో మట్టికొడుతున్నదని రాష్ట్ర ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతారెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మట్లాడారు. ఉద్యోగాలకోసం నిరుద్యోగులు రోడ్డెక్కి నిరసన తెల్పాల్సిన పరిస్థితి రావడం దారుణమన్నారు. సమావేశంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ పంగమల్లేశం,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండె మధు, నాయకులు గొడుగుస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లయ్య, చంద్రశేఖర్, పాలరమేశ్‌గౌడ్, అహ్మద్ తదతరులు పాల్గొన్నారు.

హామీని తుంగలో తొక్కిన కాంగ్రెస్

సిద్దిపేట, జూలై 5 : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు తన మేనిఫెస్టోలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేడు నోటిఫికేషన్ వేయకుండా హామీని తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీ ముట్టడి సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గంలోని విద్యార్థి నాయకులను అర్ధరాత్రి పోలీసులు అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన విద్యార్థి నాయకులను సిద్దిపేట పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పరామర్శించిన అనంతరం బీఆర్ఎస్ నాయకులు గుండు శ్రీనివాస్, బీఆర్ఎస్ వై నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మ రజనీకాంత్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారన్నారు. నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ, విద్యార్థి విభాగం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు ఆకుబత్తిని రాము తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న 66 ఫోన్లు రికవరీ

సిద్దిపేట కలెక్టరేట్, జూలై 5 : సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో కొన్ని రోజుల నుంచి పడిపోయిన, దొంగిలించబడిన 66 ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు శుక్రవారం సీపీ కార్యాలయంలో అందజేసినట్లు సీపీ డాక్టర్ అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్‌ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవరైన దొంగలించినా వెంటనే సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో డాటా నమోదు చేయాలని అప్పుడే ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఐటీ సెల్ ఎస్సై నరేందర్‌రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది స్వప్న, శ్రీకాంత్, రమేశ్, మల్లేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ కాలనీని సందర్శించిన మంత్రి

హుస్నాబాద్, జూలై 5 : అక్కన్నపేట మండలంలోని నందారం క్రాసింగ్ వద్ద గౌరవెల్లి రిజర్వాయర్ ముంపు బాధితులు ఆర్‌అండ్‌ఆర్ కాలనీని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం కలెక్టర్ మనుచౌదరితో కలిసి సందర్శించారు. కాలనీలో ఇండ్ల నిర్మాణం, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని, విద్యుత్ సరఫరా, ఇండ్ల పట్టాలు, పాఠశాల ఏర్పాటు, ఓవరహెడ్ ట్యాంకు నిర్మాణం చేయాలని, ఇతర సౌకర్యాలు లేక కూడా ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు మంత్రికి వివరించారు.

పౌష్టికాహారంతోనే తల్లిబిడ్డ క్షేమం

హస్నాబాద్‌టౌన్, జూలై 5: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారంతీసుకుంటనే ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని 20వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రోత్‌మేళా నిర్వహించారు. కౌన్సిలర్ సుప్రజ, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీమతి, సుజాత, ఎఎన్ఎం ప్రేమలత, ఆర్పీ సరిత పాల్గొన్నారు.

తహసీల్‌లోని ఇసుక బహిరంగ వేలం

సిద్దిపేట అర్బన్, జూలై 5 : సిద్దిపేట అర్బన్ మండల తహసీల్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఇసుకను ఈ నెల 9వ తేదీన బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సలీం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి ఆట్టి ఇసుకను తహసీల్ కార్యాలయానికి తరలించామని తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనాలనుకునే వారు ఈ నెల 9న ఉదయం 11 గంటలకు తహసీల్ కార్యాలయానికి చేరుకోవాలని తెలిపారు.

దుబ్బాక సర్కారు దవాఖానలో అరుదైన చికిత్స

ఒకరికి 14 కిలోల గడ్డ.. మరొకరికి 5 కిలోల కంతిని తొలిగించిన వైద్యులు

దుబ్బాక, జూలై 5 : దుబ్బాక వంద పడకల దవాఖానలో శుక్రవారం రెండు అరుదైన శాస్త్రచికిత్సలు చేశారు. దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేట-భూంపల్లి మండలం ఎనగుర్తి గ్రామానికి చెందిన శర్వాణి ఎల్లయ్యకు కడుపు వద్ద పెద్ద గడ్డ ఏర్పడి ఇబ్బందికరంగా మారింది. దుబ్బాక వంద పడకల దవాఖానలో వైద్యులకు చూపించగా, శుక్రవారం వైద్యాధికారి హేమరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శస్త్రచికిత్స ద్వారా 15 కిలోల గడ్డను తొలిగించారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్‌కు చెందిన దేవాలక్ష్మికి కడుపులో కంతి ఏర్పడి తీవ్రమైన కడుపునొప్పితో బాధపడటంతో .. ఆమెకు శాస్త్రచికిత్స ద్వారా కడుపులో 5 కిలోల వారియన్ మాస్ కంతిని తొలిగించారు.

హరితహారం చెట్లు నరికివేత

చిట్యాలలో నరికివేసిన హరితహారం చెట్లు

చేర్యాల, జూలై 5 : మండలంలోని చిట్యాల గ్రామంలో హరితహారంలో నాటిన మొక్కలు ఇప్పుడు చెట్లుగా మారి ప్రజలకు నిడనిస్తున్నాయి. కానీ, కొన్ని రోజులుగా చిట్యాల గ్రామంలోని కొందరు ప్రైవేటు వ్యక్తులు ఎలాంటి అనుమతి లేకుండా చెట్లను నరికి వెస్తున్నారు. నాటిన మొక్కలను రక్షించాల్సిన అధికారులు సైతం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఆర్టీసీ బస్సు ఢీకొని హెచ్ఎం మృతి

చంద్రశేఖర్ (ఫైల్)

చేర్యాల, జూలై 5 : సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలం రెడ్యానాయక్ తండా ఉన్నత పాఠశాలలో హెడ్‌మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.చంద్రశేఖర్(59) శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శుక్రవారం బైక్‌పై పాఠశాలకు వెళ్తుండగా చేర్యాల పట్టణ శివారులో ఆర్టీసీ బస్ ఆయన బైక్‌ను వెనుకనుంచి ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. హెచ్ఎంను స్థానికులు హుటాహుటిన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతుడు జహీరాబాద్ ప్రాంత వాసి అని, అతనికి భార్య, కుమారుడు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

కొండపాక ఐవోసీ ముందు నిరసన తెలుపుతున్న గ్రామపంచాయతీ కార్మికులు

కొండపాక(కుకునూరుపల్లి), జూలై 5 : గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని శుక్రవారం కొండపాక మండల కేంద్రంలో మండల సమీకృత కార్యాలయాన్ని శుక్రవారం ఉమ్మడి కొండపాక మండల గ్రామపంచాయతీ కార్మికులు ముట్టడించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు తలాసీల్దార్ దిలీప్‌కుమార్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతి ప్రతం అందజేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బర్మ కొమురయ్య, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు అమ్ముల బాలనర్సయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గత 9 నెలల నుంచి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల మందుకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు పర్చాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల కార్యదర్శి ముడోజు కనకచారి మద్దతు తెలిపారు.

గురుకులంలో విద్యార్థుల మధ్య ఘర్షణ

10వ తరగతి విద్యార్థుల పై దాడి చేసిన ఇంటర్ స్టూడెంట్స్

విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌సీవో నిర్మల

చేర్యాల, జూలై 5 : పట్టణంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలలో విద్యార్థులు మధ్య ఘర్షణ గురువారం అర్ధరాత్రి చోటు చేసుకున్నది. ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న 8 మంది విద్యార్థులు 10వ తరగతి అభ్యసిస్తున్న సుమారు 30 మంది విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టడడంతో దెబ్బలు తాళలేక పలువురు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలీస్‌స్టేషన్ వరకు అర్ధరాత్రి పరుగెత్తుకువచ్చి తమ గోడును పోలీసులకు విన్నవించుకున్నారు. రోజువారీగా స్టడీ అవర్స్ కొనసాగుతున్న సమయంలో 10వ తరగతి విద్యార్థులు అల్లరి చేస్తున్నారంటూ ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులు నేరుగా వారి గదికి వెళ్లి వారిపై దాడికి దిగారు. ఘటన తీవ్రతరం కావడం వారిని కాపాడేందుకు అధ్యాపకులు రాకపోవడంతో పలువురు విద్యార్థులు కళాశాల భవనం వెనుక ఉన్న ప్రదేశం నుంచి రాత్రి పోలీస్‌స్టేషన్ వచ్చి తమ గోడును వెళ్లబోసుకున్నారు. దీంతో పోలీసులు కళాశాలకు వెళ్లి అందరిని శాంతింపజేయడంతో పాటు నిందితులపై కేసు నమోదు చేస్తామన్నారు.ఈ ఘటన విషయమై కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌బాబు మాట్లాడుతూ ఇంటర్ సీనియర్ విద్యార్థులు దాడికి పాల్పడ్డారని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

గజ్వేల్ : మొక్కలు నాటుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

ధూళిమిట్ట మండలంలోని జాలపల్లిలో మొక్కలు నాటుతున్న మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు

మొక్కలు నాటి సంరక్షించాలి

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ఎమ్మెల్సీ యాదవరెడ్డి

హుస్నాబాద్, జూలై 5 : విరివిగా మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణాన్ని సమతుల్యంగా ఉంచడం సామాజిక బాధ్యతగా గుర్తించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని టీసీఎస్ మోడల్ స్కూల్ ఆవరణలో కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటి వన మహోత్సవాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రజితావెంకట్, అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్డీవో రా మ్మూర్తి, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ శివయ్య పాల్గొన్నారు.

రాయపోల్‌లో..

రాయపోల్,జూలై 5: మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో హరితవానాల్లో మండల ప్రత్యేకరి గజ్వేల్ డివిజన్ వ్యవసపాయధికారి బాబునాయక్,మండల ఎంపీడీవో బాలయ్య, ఈజీఎస్ ఏపీవో రాములు,వివిధ శాఖల అధికారులు అధ్వర్యంలో మొక్కలు నాటారు.

రేపటి తరానికి మొక్కలు నాటాలి

మిరుదొడ్డి, జూలై 5 : భవిష్యత్‌కు గ్రామాల్లోని ప్రజలు మొక్కలు నాటాలని ఏపీడీ శివాజీ అన్నారు. వన మహోత్సవంలో భాగం గా మిరుదొడ్డి మండల వ్యాప్తంగా అధికారులు మొక్కలను నాటారు.

మద్దూరులో..

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 5 : మద్దూరు, ధూళిమిట్ట మండలాల వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మద్దూరు, రేబర్తి, లద్నూర్ గ్రామాలలో మండల ప్రత్యేకాధికారి రాధిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

చేర్యాల మున్సిపాలిటీలో ..

చేర్యాల, జూలై 5 : మున్సిపాలిటీ పాలక వర్గం, అధికారులు వన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపరాణి, కమిషనర్ గోల్కొండ నర్సయ్యతో కలిసి మొక్కలు నాటారు.

జగదేవ్‌పూర్‌లో..

జగదేవ్‌పూర్, జూలై 5 : ప్రతి గ్రామంలో మొక్కలు నాటి సంరక్షించాలిని డీఎల్పీవో లత పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, నాయకుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

మర్కూక్‌లో..

మర్కూక్, జూలై 5 : వనమహోత్సవం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలని మర్కూల్ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు అచ్చంగారి భాస్కర్ తెలిపారు. మండలకేంద్రంలో మొక్కలు నాటారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

గజ్వేల్, జూలై 5 : మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లోని 17వ వార్డుతో పాటు బయ్యారంలో అధికారులతో కలిసి వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. మున్సిపాల్ చైర్మన్ రాజమౌళి,వైస చైర్మన్ జకీయొద్దీన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వర్గల్‌లో ..

వర్గల్, జూలై 5 : మండలకేంద్రమైన వర్గల్‌తో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం వన మహోత్సవం పురస్కరించుకొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.

గుర్రాలగొంధిలో..

నారాయణరావుపేట, జూలై 5 : మండల పరిధిలోని గుర్రాలగొంది గ్రామంలో ఎంపీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పచ్చదనంతోనే.. ఆరోగ్యం

దుబ్బాక,జూలై 5 : పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేశ్ కుమార్ తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా దుబ్బాక పట్టణంలోని మాలకుంట వద్ద మొక్కలు నాటారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి, జూలై 5 : మండలంలోని మోడల్ స్కూల్‌ల్లో వనమహోత్సవంలో భాగంగా అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మప్ప మాట్లాడుతూ పర్యావరణ పరిక్షణకు మొక్కలు నాటాలని కోరారు.

హుస్నాబాద్ మోడల్ స్కూల్‌లో మొక్కలు నాటుతున్నమంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మనుచౌదరి తదితరులు

దుబ్బాక లో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి

మిరుదొడ్డిలో మొక్కలు నాటుతున్న అధికారులు

చేర్యాలలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం రద్దు చేయాలి

సిద్దిపేట కలెక్టరేట్, జూలై 5 : కేంద్ర బీజేపీ ప్రభుత్వం బొగ్గుగనుల వేలం పాటను వెంటనే రద్దు చేయాలని, సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాక్‌లను కేటాయించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా సీపీఎం కార్యవర్గ సభ్యులు గోపాలస్వామి, శశిధర్, సత్తిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులైన గీత కార్మికులకు లైసెన్సులు మంజూరు చేయాలి

ఎక్సైజ్ సూపరింటెంట్ శ్రీనివాస్ మూర్తికి సమస్యలను వివరిస్తున్న అంబటి బాలచందర్‌గౌడ్

కొండపాక(కుకునూరుపల్లి), జూలై 5 : అర్హులైన గీత కార్మికులకు లైసెన్సులు మంజూరు చేయాలని గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ అంబటి బాలచందర్‌గౌడ్ కోరారు. శుక్రవారం గీత కార్మికుల సమస్యలపై సిద్దిపేట ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మూర్తిని కలిసి గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లాలో సొసైటీలను ఏర్పాటు చేసి వాటికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందే విధంగా కృషి చేయాలని కోరారు. గౌడ సంఘం నాయకులు కొండ కండ్ల భిక్షపతిగౌడ్, చిగురుపల్లి చంద్రశేఖర్ గౌడ్, అంబటి నర్సింహులుగౌడ్, కొడకండ్ల కనకరాజుగౌడ్, తిప్పారం హరీశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా కలెక్టర్ పుట్టిన రోజు వేడుకలు

మంత్రి సమక్షంలో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ మనుచౌదరి

హుస్నాబాద్, జూలై 5 : సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి జన్మదిన వేడుకలు శుక్రవారం హుస్నాబాద్‌లోని టీఎస్ మోడల్ స్కూల్‌లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పాఠశాల విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ కేక్ కట్‌చేయగా మంత్రి పొన్నం ఆయనకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

సురభి కళాశాలలో ఫుడ్ పాయిజన్ జరగలేదు

సిద్దిపేట అర్బన్, జూలై 5 : మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో గల సురభి మెడికల్ కళాశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని వచ్చిన వదంతులలో నిజం లేదని కళాశాల చైర్మన్ హరీందర్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలోని నర్సింగ్ విభాగానికి చెందిన సుమారు పది మంది విద్యార్థురులు గురువారం బయట నుంచి ఆహారం తీసుకొని తినడం వల్లనే అస్వస్థకు గురయ్యారు తప్ప కళాశాలలో తిన్న ఆహారం కాదని తేల్చి చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని చైర్మన్ హరీందర్ రావు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ల వితరణ

బెజ్జంకి, జూలై 5: మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన చిలుముల పవన్ అనే యువకుడి జ్ఞాపకార్థం తోటి మిత్రులు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్లు, పలకలను అందజేశారు కార్యక్రమంలో చిలుముల అజయ్, చుక్క అనిల్, ముంజ అరవింద్ పాల్గొన్నారు.

అభివృద్ధికి ఐక్యంగా కృషి చేద్దాం ..

జగదేవపూర్ జూలై 5: ఉపాధ్యాయులు విద్యాశాఖ సిబ్బంది అందరూ ఐక్యంగా పని చేసి పాఠశాలలను అభివృద్ధి చేసుకుందామని సూచించినట్లు పాటశాల విద్యాశాఖ డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి (ఐఏఎస్) పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు శశిధర్మ తెలిపారు. జగదవేపూర్ గ్రామానికి చెందిన వెంకటనర్సింహారెడ్డి ఉపాధ్యాయ వృతి నుంచి అంచెలంచెలుగా ఎదిగి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శాసనమండల సభ్యులు కూరరఘోత్తంరెడ్డి పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, జిల్లా నాయకులతో ఆయనను వారి నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పరామర్శ..

కోహెడ జూలై 5 : కోహెడ మండలం తంగల్లపల్లి గ్రామానికి చెందిన నాయకుడు ఎడబోయిన ప్రహ్లాద్ రెడ్డి గారి తల్లి మణెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ కోనే శేఖర్, నాయకులు పిల్లి సంపత్, కొత్తూరి రాజేందర్, చామంతుల తిరుపతి తదితరులు ఉన్నారు.

సర్టిఫికెట్ పోయినది

నేను, చిలుక రమేష్, తండ్రి: దేవదాసు, వయస్సు: సుమారు 34 సం॥లు, నివాసం: ఇం.నెం. 9-10/3/1, గజ్వేల్ టౌన్, గజ్వేల్ మండలం, సిద్దిపేట జిల్లా, తెలంగాణ, ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, గవర్నమెంట్ హైస్కూల్, గజ్వేల్, గజ్వేల్ మండలం, సిద్దిపేట జిల్లా ద్వారా రోల్ నెం. 0399703, సర్టిఫికెట్ నెం. 4088415 కలిగిన దానితో జూన్, 2007లో బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ద్వారా నిర్వహించబడిన SSCకి హాజరయ్యాను. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ద్వారా జారీ చేయబడిన SSC ఒరిజినల్ మార్కుల మెమో పోయినది. ఎవరికైనా దొరికినచో సంప్రదించండి: 9441085028.